# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

- మాజీ కౌన్సిలర్ ప్రవీణ సంతోష్
- వట్పల్లిలో జరిగే అలై బలై కార్యక్రమానికి ఆందోల్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

**అందోల్ అక్టోబర్ 6 (సిరి న్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం వట్పల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అలాయి భళాయి కార్యక్రమం చంటి పద్మ క్రాంతి కిరణ్ కు అందోల్ బిఆర్ఎస్ నాయకులు ఆమెకు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ చుట్టు పక్కల గ్రామాల నుండి భారీగా వట్టపల్లిలో జరిగే అలై బలై కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు , నాయకులకు అందరికీ దసరా పండగ శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీష్ రావు తెలియజేశాడు . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీగా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి బాకీ కార్డుల వివరాలు ప్రజల వద్దకు చేర్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రవీణ సంతోష్, బిఆర్ఎస్ సీనియర్ పార్టీ నాయకులు పెండ గోపాల్, తుడుం రాజు, శివ, సురేష్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



**అందోల్ అక్టోబర్ 6 (సిరి న్యూస్):** అందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ రోళ్ళపడ్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించరు. రోళ్లపాడు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించిన ఆరోగ్య పరీక్షల్లో భాగంగా భవన నిర్మాణ కార్మికులతో పాటు గ్రామ ప్రజలు సైతం పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డా, ఎండి ఎండి, ఇర్ఫాన్ ఇర్ఫాన్, ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ వెల్నె సెంటర్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇసాంతోపాటు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మెడికల్ కళాశాలలో పారా మెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 6 (సిరి న్యూస్):** సంగారెడ్డి మెడికల్ కళాశాల యందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను 2 సంవత్సరాల పారా మెడికల్ కోర్సులకు సంబంధించిన డిప్లొ మా ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సు 30 సీట్లు (డి ఓ ఏ), డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సు 30 సీట్ల (డి ఎం ఐ టి) ప్రవేశాల కోర కు ఆసక్తి, అర్హత గల అభ్యర్థుల నుండి ఆన్లైన్ లో దరఖాస్తులను కోరడమైనది. అర్హత గల అభ్యర్థులు తమ అప్లికేషన్లను (దరఖాస్తులను) www.tgpmb.telangana.gov.in నందు సమర్పించగలరు. తదుపరి ఆ యొక్క దరఖాస్తులను సంగారెడ్డి మెడికల్ కాలేజ్ ఆఫీస్ నందు 28 అక్టోబరు 2025 సాయంత్రం 05.00 గంటల లోపు సమర్పించగలరు. ఏదైనా సందేహం కొరకు ఫోన్ నంబర్ 7382944897 ను, సంగారెడ్డి మెడికల్ కళాశాల కార్యాలయాన్ని పని వేళలు 10.30 నుండి 05.00 మధ్య సంప్రదించగలరు తమ సందేహాలను వెబ్సైట్ www.tgpmb.telangana.gov.in, www.gmcsangareddy.org లను సందర్శించి నివృత్తి చేసుకోగలరు.



# కోతుల తాకిడికి వరి పొలం నాశనం

- చేతికొచ్చిన పంట నేలపాలు
- అసలే వర్షాలకు నీట మునిగితే
- కోతులు సర్వనాశనం చేశాయి: రైతు ఆంజనేయులు

**గుమ్మడిదల, అక్టోబర్ 6 (సిరి న్యూస్):** కోతుల తాకిడికి వరి పొలం పూర్తిగా నాశనం అయిన సంఘటన గుమ్మడిదలలో చోటుచేసుకుంది. పురపాలక సంఘం గుమ్మడిదల లోని కాశ బోయిన ఆంజనేయులు తన పంట పొలంలో వరి సాగు చేస్తున్నారు. అసలే వర్షాలకు నీట మునిగితే వర్షాలు తగుముఖం అనుకున్న సమయంలో ఒక్కసారి కోతుల దాడి చేయడంతో వారి పొలం పూర్తిగా చిందరవందరగా మారిపోయింది. నిత్యం వందల సంఖ్యలో కోతులు పంట పొలాల పైకి రావడం మూలాన సాగుచేసిన వరి పొలం పూర్తిగా చిందరవందరంగా చేశాయని రైతు వాపోయారు. అప్పులు చేసి పంటలు పండిస్తుంటే ఈ కోతుల వల్ల చేతికొస్తాదనుకున్న పంట నేలపాలైందన్నారు. వాటిని రాకుండా చేయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోతుంది అన్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి కోతుల తాకిడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని లేదంటే వంట సాగు చేయడానికి అప్పులు చేస్తున్నామని పూర్తిస్థాయిలో అప్పుల ఊబిలో కూరుకుపోతామని రైతు కాశ బోయిన ఆంజనేయులు అధికారులను కోరారు.